క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో లక్ష్మీనరసింహ హోమం

తిరువూరు: తిరువూరులో పునర్నిర్మించిన రంగనాయకస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీనరసింహ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ప్రతిష్ఠించనున్న ఆలయ ధ్వజస్తంభం, శిఖరాలతో శోభాయాత్ర ఉత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త దారా రంగారావు, నిర్మాణ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ధర్నాతి ప్రసాద్‌కు పీహెచ్‌డీ

ఎ.కొండూరు: మండలంలోని చీమలపాడు గ్రామానికి చెందిన ధర్నాతి ప్రసాద్ పీహెచ్‌డీ అందుకున్నారు. పేద కుటుంబంలో జన్మించిన ప్రసాద్ తల్లిదండ్రులు కూలి చేస్తూ ఉన్నత స్థాయి చదువులు చదివించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కింద క్యాన్సర్ కేర్‌హెల్త్ సిస్టంలో డేటా విశ్లేషణ కోసం కృత్రిమ మేధస్సు మిషన్ లెర్నింగ్ అనే అంశాల్లో ప్రతిభ కనబరిచినందుకు పీహెచ్‌డీ డాక్టరేట్ దక్కింది. ఈ అవార్డును ఉత్తరప్రదేశ్‌లో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ డైరెక్టర్ రాజేష్‌సింగ్, అకాడమిక్ డీన్ డాక్టర్ వివేక్ సచ్చాన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రిమ్‌కి శర్మ చేతుల మీదుగా అందించారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

కలగర రామచంద్రాపురం (విస్సన్నపేట): మండలంలోని కలగర పంచాయతీ రామచంద్రాపురంలో ఉన్న అలివేలు మంగా గోదా సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పాల్గొని దేవస్థానంలోని కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీ సభ్యులు లోకేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీపీ మెర్సీ వనజాక్షి, సర్పంచ్ రమ, సచివాలయ గృహసారథుల మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, నాయకుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మైలవరం: మైలవరంలోని ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో ఆర్ అండ్‌బీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌–2023ను ఈఈ జీ ఏడుకొండలు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి అప్పారావు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోతుల లక్ష్మీనర్సులు, ఎన్జీఓ మండల అధ్యక్షుడు రఘుపతి, మస్తాన్, గోపాల్, జాన్సన్, ప్రవీణ్, గణపతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఊటుకూరు(గంపలగూడెం): మండలంలోని ఊటుకూరులో షేక్ మొమిన్(46) ఇటీవల గుండెపోటుతో మరణించడంతో వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10వేలను మంగళవారం అందజేశారు. మృతుడి భార్య షేక్ షాహిదాకు ఈ మొత్తాన్ని వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు పీఏసీఎస్ అధ్యక్షులు అలపాటి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ బొల్లేపోగు రేణుకలు అందజేశారు. ఉప సర్పంచ్ సంగీతం రాఘవయ్య, జామియా మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ రహంతుల్లా, పటాన్‌బాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11 కేవీ జైన్ కాలనీ ఫీడర్ విద్యుత్ లైన్ల మరమ్మతులలో భాగంగా దిగువ పేర్కొన్న ప్రాంతాలలో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీ సీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రోడ్, గొల్లపూడి డైమండ్స్ అపార్ట్‌మెంట్ ఏరియా, హైస్కూల్ ఏరియా, టీటీడీసీ కార్యాలయం ఏరియా, టీవీ ఆర్‌ఎమ్ టవర్స్ ఏరియా, జైన్ కాలనీ ఏరియా, ఏసీబీ ఆఫీస్ రోడ్, గొల్లపూడి బైపాస్ రోడ్, అట్కిన్‌సన్ స్కూల్ రోడ్, శ్రీశైలం కాలనీ ఏరియా వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు.

ఏటీఎంలో చోరీయత్నం

తిరువూరు: స్థానిక కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలోని ఏటీఎంను గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసేందుకు యత్నించారు. నలుగురు వ్యక్తులు ఏటీఎంను ఇనుప రాడ్లతో పగులగొట్టేందుకు యత్నించి విఫలమయ్యారు. బ్యాంకు సీసీ కెమెరాలో నమోదైన ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎస్‌ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

ఎంట్రెన్స్‌లో శ్రీహర్ష ప్రతిభ

గంపలగూడెం: జనవరిలో దేశస్థాయిలో నిర్వహించిన సైనిక్ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో గంపలగూడెం మండలం తోటమూలకు చెందిన కోట శ్రీహర్ష తన ప్రతిభను చాటాడు. 300 మార్కులకుగాను 260 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు.

ప్రభుత్వ సేవలు ప్రశంసనీయం

జూపూడి(ఇబ్రహీంపట్నం): గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు ప్రశంసనీయమని కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ రమిత్‌మౌర్య అన్నారు. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ముగ్గురు ప్రతినిధుల బృందం జూపూడి గ్రామంలో మంగళవారం పర్యటించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో వర్మికంపోస్ట్ తయారు, విక్రయాలు, రైతుల వినియోగంపై ఆరా తీశారు. కేంద్రబృందం సభ్యులు సతేంద్ర ఝ, నిల్లై కె.సింగ్ ప్రభుత్వ సేవలపై సంతృప్తి వ్యక్తంచేశారు.

శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలి

తిరువూరు: విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎంఈఓ చదల రామకృష్ణ సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీనిధి స్కూలులో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. సిద్ధార్థ స్కూలులో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను పలువురు సందర్శించారు.

సీవీ రామన్ జీవితం ఆదర్శనీయం

రెడ్డిగూడెం: నేటితరం విద్యార్థులకు సర్ సీవీ రామన్ జీవితం ఆదర్శనీయమని హెచ్‌ఎం జి.అనుగ్రహప్రసాద్ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విజయబాబు కాలనీలో ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

మానవ మనుగడకు సైన్స్ ఆధారం

ఇబ్రహీంపట్నం: మానవ మనుగడకు శాస్త్రసాంకేతిక రంగాలే ఆధారమని ప్రముఖ వైద్యులు మామిడి సీతారామారావు అన్నారు. జాకీర్‌హుస్సేన్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం మంగళవారం జరిగింది. ప్రిన్సిపాల్ మహబాషా, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. కాచవరం ఎంపీపీ పాఠశాలలో సైన్స్ దినోత్సవం జరిగింది. హెచ్‌ఎం నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు ఇర్ఫాన్ పాషా, ప్రభూజీ పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శన

తిరువూరురూరల్: మండలంలోని ఎర్రమాడు యూపీ, కోకిలంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్‌లో క్విజ్‌పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. సర్పంచ్ బొర్రా మాధవి, యూపీ స్కూలు హెచ్‌ఎం హరికృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



తిరువూరులో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంఈఓ

జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

మైలవరం: శాస్త్ర, సాంకేతిక రంగాలలో విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోనేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు దోహదపడతాయని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్‌డే పురస్కరించుకుని మంగళవారం కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను జయప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథరెడ్డి పాల్గొన్నారు.

చాట్రాయిలో..

చాట్రాయి: మండలంలోని మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నంపేట సిద్ధార్థ హైస్కూల్లో గుండె, లివర్ పని చేసే వాటిపై పలు రకాల సైన్స్ ప్రయోగాలు చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, న్యాయ నిర్ణేతలు లక్ష్మి, బ్రహ్మచారి పాల్గొన్నారు.

పరిశోధనలపై ఆసక్తి కనబరచాలి

నూజివీడు: విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి కనబరచాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు సైతం బోధనను కొనసాగించాలని కృష్ణాయూనివర్సిటీ పరిధిలోని పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలేజీ ఆఫ్ పీజీ స్టడీస్ ప్రిన్సిపాల్ ఆచార్య వెంకట రాము అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పీజీ కాలేజీలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు సీకే జయశంకర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో అప్లైడ్ మ్యాథ్స్ హెచ్‌వోడీ తాళ్ల హైమావతి పాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: పట్టణంలోని పలు పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల, నాగార్జున, గీతమ్స్ పాఠశాలల్లో సర్ సీవీ రామన్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీచైతన్య స్కూల్లో జరిగిన కార్యక్రమంలో శాస్త్రీయ విజ్ఞాన ప్రాధాన్యతను సీఐ భీమరాజు, ఎస్‌ఐ దుర్గాప్రసాద్ వివరించారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

ఆగిరిపల్లి: సైన్స్‌పై మక్కువ పెంచుకుని విద్యార్థులు కొత్త ఆలోచనలతో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆగిరిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పుష్పలత అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈదులగూడెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌డేను ఎంఈఓ పి.రత్నకుమార్ సందర్శించి అభినందించారు. హెచ్‌ఎం హరిశరణ్, పాల్గొన్నారు.

మైలవరంలో..

మైలవరం: మైలవరం వివేకానంద హైస్కూల్‌లో జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు నూతన ఆలోచనలతో తయారు చేసిన మోడల్స్‌ను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తోటమూలలో..

తోటమూల(గంపలగూడెం): జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పలు అంశాలను ప్రదర్శించారు.

జగనన్న ప్రభుత్వం సంక్షేమ రాజన్న రాజ్యం

ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

ముసునూరు: ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు అందుకుంటూ రాష్ట్రం రాజన్న రాజ్యంగా మారుతోందని ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్ అప్పారావు పేర్కొన్నారు. ముసునూరు మండలం బలివే సచివాలయ పరిధిలోని యల్లాపురం ఎస్సీ వాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయన గడప గడపకు వెళ్లి లబ్ధిదారులను పలకరిస్తూ, పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా పథకాలు అందరికీ అందిస్తున్నామని చెప్పారు. అర్హత ఉండి కూడా పథకాన్ని అందుకోలేక పోయినవారు అధికారులకు తెలియపర్చి పథకాన్ని పొందాలని సూచించారు. పథకాలను గుర్తించి జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, ఎంపీపీ కృష్ణకుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ శేషగిరిరావు, సర్పంచ్ రావు ప్రవీణ సుధాకర్, ఎంపీటీసీ సభ్యురాలు రాటాలు పాల్గొన్నారు.

గడప గడపకు అందుతున్న సంక్షేమఫలాలు

ఎమ్మెల్యే రక్షణనిధి



పెనుగొలనులో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రక్షణనిధి

పెనుగొలను(గంపలగూడెం): ఏ రాష్ట్రంలో లేని విధంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు. గంపలగూడెం మండలం పెనుగొలనులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాల అమలు జరగాలంటే వచ్చే సాధారణ ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపరచాల్సి ఉందన్నారు. శిథిలావస్థకు చేరిన కమ్యూనిటీ హాల్ స్థానంలో కొత్త భవనం నిర్మించాలని, కాలనీకి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు శామ్యూల్, సర్పంచ్ లలిత, ఎంపీటీసీ సభ్యుడు శ్రీను, సొసైటీ అధ్యక్షుడు వి.శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, సీహెచ్ నరసారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మెట్టగుట్ట శ్రీనివాసస్వామి, దేవస్థానం చైర్మన్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

'పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడయ్యా'

జి.కొండూరు: ప్రతి నెలా మొదటి తారీఖున టంచన్‌గా పింఛన్ ఇంటికి తెచ్చి అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడని కవులూరు గ్రామానికి చెందిన చెన్నోజి కనకదుర్గ ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ వద్ద హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కవులూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ మంగళవారం నిర్వహించారు. ముందుగా స్థానిక గంగానమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లిన ఎమ్మెల్యే వసంత, ప్రభుత్వ పథకాల పంపిణీ తీరును ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మన వంతుగా ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు.



సంక్షేమ పథకాల పంపిణీపై మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

బీసీ విభాగాన్ని బలోపేతం చేయాలి

ఇబ్రహీంపట్నం: జిల్లాలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన నిడుముక్కల శివశంకరరావుతో అన్నారు. ఎమ్మెల్యే వసంతను శివశంకరరావు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. శాలువాతో సత్కరించారు.

కంచు గంట వితరణ

తిరువూరు: శ్రీరంగనాయకస్వామి దేవస్థానానికి ఒక దాత కంచు గంటను మంగళవారం వితరణ ఇచ్చారు. ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగి రామారావు, భారతి కుటుంబసభ్యులు రూ.50 వేల విలువ చేసే గంటను ఆలయ ధర్మకర్త రంగారావుకు అందజేశారు.

డ్రెయినేజీలో పూడిక తీత

చాట్రాయి: మండలంలోని చిత్తపూరు పడమట దళితవాడలో మంగళవారం సర్పంచ్ రమేష్ డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల వద్ద డ్రెయినేజీ లేకపోవడంతో మురుగు నిలిచిపోవడంతో పూడిక తీత పనులు చేపట్టారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ త్రివేణీదుర్గ

నూజివీడు: నూజివీడు మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారంతోపాటు తాగునీటి సరఫరాను పటిష్ఠంగా అమలు చేస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ అన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మున్సిపాలిటీని ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంటులతో అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణంలోని 32 వార్డుల్లో కుక్కలను పట్టించి అటవీ ప్రాంతంలో వదిలేయాలని కోరారు. పశుసంవర్ధకశాఖ ఏడీ మామిడి వెంకటేశ్వరరావు, 32వ వార్డు కౌన్సిలర్ నాగమల్లేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, షేక్ మెహబూబ్‌బీ, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, మేనేజర్ కె.మనోజ, డీఈ దాస్యం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న త్రివేణీదుర్గ

సంక్షిప్తం

వైఎస్సార్ జలకళతో రైతులకు మేలు

చాట్రాయి: వైఎస్సార్ జలకళ పథకం రైతులకు ఎంతో దోహదపడుతుందని పర్వతాపురం సర్పంచ్ మిద్దె శివాజీ అన్నారు. ఈ పథకాన్ని మంగళవారం ఆయన గ్రామంలో ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠ

తిరువూరు: మండలంలోని రెండు దేవాలయాల్లో బుధవారం విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు తిరువూరు రంగనాయకస్వామి ఆలయం, రాజుగూడెం సీతారామచంద్రస్వామి ఆలయాల్లో ధ్వజస్తంభ, దేవతా విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్‌ఆర్‌ఆర్ హైస్కూల్‌కు సౌర వెలుగులు

నూజివీడు: పట్టణంలోని 125 ఏళ్ల చరిత్ర గల ఎస్‌ఆర్‌ఆర్ హైస్కూల్‌కు సోలార్ విద్యుత్ అందుబాటులోకొచ్చింది. 1973 – 74 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు రూ.4 లక్షల వ్యయంతో సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించారు. హైస్కూల్ పైభాగంలో సోలార్ పలకలను ఏర్పాటు చేశారు. దీంతో ఈ పాఠశాలకు విద్యుత్ అంతరాయం ఉండదు. ప్రతినెలా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన పని లేదు. హైస్కూల్‌లో మొత్తం 30 గదులున్నాయి. ఈ గదుల్లో లైట్లు, ఫ్యాన్లకు నెలకు విద్యుత్ బిల్లు రూ.7 వేల నుంచి రూ.9 వేల వరకు వస్తోంది. ఇక ఈ మొత్తం ఆదా కానుంది. ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను విద్యాశాఖ కాకినాడ ఆర్జేడీ జి.నాగమణి బుధవారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు హెచ్‌ఎం భాగవతుల హేమలత ఏర్పాట్లు పూర్తి చేశారు.

నైతిక విలువలతో విద్యా బోధన

భవానీపురం(విజయవాడపశ్చిమ): నైతిక విలువలతోకూడిన విద్యా బోధన తమ పాఠశాల ప్రత్యేకతని ఎన్‌ఆర్‌ఐ'స్ ఇండియన్ స్ప్రింగ్స్ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ కొమ్మారెడ్డి చైతన్య అన్నారు. గొల్లపూడి ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు, చిన్నారుల వెస్టర్న్ డాన్స్‌లు అలరించాయి. ముఖ్యఅతిథిగా కొమ్మారెడ్డి చైతన్య హాజరయ్యారు. ప్రిన్సిపాల్ వాణికుమారి, స్కూల్ ఇన్‌చార్జ్‌లు బాషా, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

నూజివీడు: విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలిని డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నూజివీడు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మహిళా సంరక్షణ కార్యదర్శులకు మంగళవారం ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో రూరల్ సీఐ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నూజివీడు: మండలంలోని దిగవల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఈ నెల ఒకటో తేదీన మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీసీపీడీసీఎల్ నూజివీడు ఈఈ డి.కృష్ణనాయక్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దిగవల్లి, లీలానగర్, మిట్టగూడెం, తూర్పు దిగవల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

దాడి ఘటనపై కేసు

ఆగిరిపల్లి: ఓ వ్యక్తిపై అకారణంగా దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎన్.చంటిబాబు తెలిపారు. మండలంలోని సీతారామపురానికి చెందిన కె.శ్రీనివాసరావు వడ్రంగి పని చేశావాడు. అదే గ్రామానికి చెందిన ఎ.రంగారావు ఇంటి సమీపంలోని వడ్రంగి పనికి వెళ్లాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో గత నెల 21న సీతారామపురంలోని కొత్త కాలనీలో పని చేసుకుంటుండగా రంగారావు వెనుక నుంచి వచ్చి కర్రతో తలపై కొట్టి, చంపేస్తానని బెదిరించి వెళ్లిపోయాడని శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఎస్‌ఆర్‌ఐలో సన్‌రైజ్ సంబరాలు

ఆగిరిపల్లి: మండలంలోని పోతవరప్పాడు ఎస్‌ఆర్‌ఐ ఇంజినీరింగు కళాశాలలో సన్‌రైజ్ 2023 జాతీయ సదస్సును మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ నాగభాస్కర్, కళాశాల డైరెక్టర్ రోశయ్య, సీఎస్‌ఈ డీన్ సాంబశివరావు పాల్గొన్నారు.

గడప గడపకు నిధులతో రహదారుల నిర్మాణం

తిరువూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన నిధులతో పట్టణంలో రహదారుల అభివృద్ధి చేస్తున్నామని తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి తెలిపారు. మంగళవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది. నాలుగు వార్డుల్లో సీసీ రహదారుల నిర్మాణ నిమిత్తం రూ.20 లక్షలు మంజూరయ్యాయని చైర్‌పర్సన్ వెల్లడించారు. నగరపంచాయతీకి ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న దుకాణ సముదాయంలో లీజు పెంపునకు, పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు, వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలను కౌన్సిల్లో తీర్మానించారు. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి, కమిషనర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

గంపలగూడెం: టైలర్స్ దినోత్సవాన్ని ఊటుకూరు, గంపలగూడెంలలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ముందుగా టైలర్స్ ప్రదర్శన జరిపారు. ఆయా కార్యక్రమాల్లో సినియర్ టైలర్లను సన్మానించారు. ఊటుకూరులో అనారోగ్యంతో ఉన్న టైలర్ షేక్ జాన్‌బాషాకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు సాయం అందించారు. ఆయా సంఘాల అధ్యక్షులు రేసోజు సీతారామచారి, పఠాన్‌బాబు, ఉపాధ్యక్షులు సంగీతం రాంబాబు, కరీముల్లా, రవి, వాణీ పాల్గొన్నారు.

టైలర్స్‌ను చేతివృత్తిదారులుగా గుర్తించాలి

ఇబ్రహీంపట్నం: టైలర్స్‌ను చేతి వృత్తిదారులుగా గుర్తించాలని టైలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ కోరారు. టైలర్స్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి బొమ్మ గోపాలకృష్ణపాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: టైలర్ల దినోత్సవాన్ని తిరువూరులో మంగళవారం జరిపారు. అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ, తులసీరాణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జి.కొండూరు: ఇటీవల జి.కొండూరు పీహెచ్‌సీలో జరిగిన కాన్పులో నవజాత శిశువుని కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ మంగళవారం పరామర్శించారు. కట్టుబడిపాలెం గ్రామంలోని బాధితుల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే, శిశువుని కోల్పోయి న తల్లిదండ్రులు గోపి, గోపిశ్రీని పరామర్శించారు.

ముగిసిన సిలువగట్టు తిరునాళ్ల

నూజివీడు: క్రీస్తు సందేశం విన్నా పాపవిమోచన లభించినట్లేనని విజయవాడ పీఠాధిపతులు మహాఘన తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. సిలువగట్టు తిరునాళ్లు మంగళవారం ముగిశాయి. సిలువ గట్టు వద్ద జోసఫ్ రాజారావు దివ్యపూజ చేసి, క్రీస్తు సందేశాన్ని అందించారు. రెక్టార్ రెవ ఫాదర్ మరియదాసు, నూజివీడు వికారియేట్ ఫాదర్ సక్కా దేవిడ్‌రాజు, ఫాదర్ చిన్నప్ప పాల్గొన్నారు.

రికవరి ఆఫీసర్ వారి కార్యాలయం-II

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,

31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

ఫోన్ నెం.0891-2957045, ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

PROCLAMATION OF SALE-CUM-E-AUCTION SALE NOTICE

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

ఆర్.పి. నెం. 723/2017లో ఒ.ఎ.నెం. 686/2015

1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రాబ్యాంక్), లబ్బిపేట బ్రాంచ్, విజయవాడ వెర్సస్ మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ & ఇతరులు మరియు మధ్యనున్న ఒ.ఎ.నెం. 686/2015 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సబ్ సెక్షన్ (22), సెక్షన్ 19 పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ తేది. 04-12-2017న జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపబడినది.
2. ఆర్.పి.నెం. 723/2017 నందు సూచించిన ప్రొసీడింగ్స్ ప్రకారం ఈ దిగువ పేర్కొన్న సర్టిఫికెట్ ఋణగ్రహీతల నుండి రూ॥ 117,49,02,297.33 పై॥ (Rs. 6,05,85,877.33 పైసలు సంవత్సరానికి @15.75% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 11,17,63,270/- సంవత్సరానికి @15.25% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 76,93,84,644/- సంవత్సరానికి @15.50% వడ్డీతోపాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారీ ముగింపుతో, రూ॥ 23,31,68,506/- సంవత్సరానికి @14.75% వడ్డీతోపాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారీ ముగింపుతో) 21-09-2015 నుండి నెలవారీ వడ్డీతో రికవరీ సర్టిఫికెట్ మరియు వడ్డీ, కాస్ట్లు మరియు ఇతర ఖర్చులు, మొదలైనవి ఈ దిగువ ఋణగ్రహీతలనుండి తిరిగి వసూలు చేయబడును.

(CD 1) మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ : డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010. మేనేజింగ్ డైరెక్టర్.

(CD 2) శ్రీ వెంకట రామారావు అవ్వ, చైర్మన్ / డైరెక్టర్, మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

(CD 3) శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు, మేనేజింగ్ డైరెక్టర్ - హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-40, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 4) శ్రీ ఎ.సీతారామారావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్టా, హైదరాబాద్-500082.

(CD 5) శ్రీ ఎవిఎస్ఎన్ రావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-39, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 6) శ్రీఏవి శివరాం డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్టా, హైదరాబాద్-500082.

(CD 7) శ్రీ వెంకట ప్రగడ సత్య వెంకట కనక దుర్గా ప్రసాద్, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 20-6-152, చల్లా కాంతారావు వీధి, రామలింగేశ్వరరావుపేట, మూడవ లేన్, విజయవాడ-520003.

(CD 8) మెసర్స్ రిత్విక్ ఎనర్జీ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

(CD 9) మెసర్స్ ఖ్లారియన్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

(CD 10) మెసర్స్ అగ్రిగోల్డ్ ఎక్జిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎన్. శర్మ (కార్పొరేట్ గ్యారంటార్), 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

(CD 11) మెసర్స్ డ్రీమ్‌ల్యాండ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఏ.పి. రామారావు (కార్పొరేట్ గ్యారంటార్), ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

(CD 12) మెసర్స్ అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎస్.ఎన్. రావు (కార్పొరేట్ గ్యారంటార్), అగ్రిగోల్డ్ టవర్స్, 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, హైదరాబాద్-500082.

(CD 13) మెసర్స్ సాయి రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బిపేట, విజయవాడ-520010.

3. రూ॥ 177,49,02,297.33 పైసలు (తేది. 20-09-2015 వరకు లెక్కించబడిన వడ్డీ మరియు ఖర్చులు) తేది.20-09-2015 నాటికి రికవరీ ప్రొసిడింగ్స్‌లో భవిష్య వడ్డీ, ఖర్చులు మొదలైనవి.
4. సర్టిఫికెట్ డెటార్స్‌కు చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింది తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, బిడ్‌ఫామ్ దాఖలు చేయు ఆఖరితేది, రిజర్వుధర, బయానా, బిడ్ పెంపు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది. 12-04-2023, సా॥ 4.00 గం॥ల వరకు, వేలం తేది. 14-04-2023

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర (రూ॥లలో)	ధరావత్తు (రూ॥లలో)	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం*
షెడ్యూలు - సి యొక్క ఐటమ్ నెం.22	1391.95 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	15,50,00,000/-	1,55,00,000/-	5,00,000/-	ఉ॥11.00 నుండి మ॥12.00 గం॥ ల వరకు
షెడ్యూలు - సి యొక్క ఐటమ్ నెం.23	1483 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	13,00,00,000/-	1,30,00,000/-	5,00,000/-	మ॥12.00 గం॥ల నుండి మ॥01.00 గం॥ వరకు

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో పొడిగించబడుతుంది. అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినట్లయితే, వేలం సమయం 5 నిముషాలు పొడిగించబడుతుంది.

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు : మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణికృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com
6. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
7. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు బయాన మొత్తమును RTGS/NEFT/Funds బదిలీ విధానం ద్వారా అకౌంట్ నెం. 060811100004173, అకౌంట్ పేరు : అధీకృత అధికారి, బ్యాంక్ & బ్రాంచ్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, IFSC కోడ్ UBIN080081 అకౌంట్‌నకు జమ అగునట్లు చెల్లించి, మరియు పైన పట్టికలో తెలిపిన ఆఖరు తేదీ లేదా ఆలోగా అవసరమైన వివరాలతో అనగా బయాన డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, చిరునామా & ఐడి రుజువులను బిడ్ ఫారంలతో దాఖలు చేయాలి మరియు భర్తీ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని పై డాక్యుమెంట్ల స్వయం ధృవీకృత కాపీలను జతపరచి క్రింది సంతకం దారునికి 13-04-2023 సా॥ 04.00 లకు లేదా ఆలోగా చేరునట్లు రిజిస్టర్డు పోస్టు / స్పీడు పోస్టు/ కొరియర్ ద్వారా పంపవలెను. పోస్టల్ జాప్యములు పరిశీలించబడవు.
8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు ఏదేని విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్స్ మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ కాపీలను పరిశీలించటం వేలం వివరాలు తెలుసుకొనుటకు శ్రీ కె.సైదారావు, ఏజియమ్ (మొబైల్ నెం.8074858053, ల్యాండ్ లైన్ 0891-2537792) ఇ-మెయిల్ ఐడి : ubin0817295@unionbankofindia.bank వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ / అధీకృత అధికారి ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డరుకు అందజేస్తారు.

ఆస్తి వివరములు : షెడ్యూలు-సి : ఐటమ్ నెం.22 : విజయవాడ, బీసెంట్ రోడ్, గాంధీనగర్, మల్లిఖార్జునరావు వీధి, అసెస్‌మెంట్ నెం.107776,107777, 107778, 107779, 107780, డోర్ నెం. 14-20-27 కలిగిన మొత్తం 1421.59 చ॥గ॥ల ఆస్తి CD-12 కు చెందినది. రిజిస్టర్డు క్రయదస్తావేజు నెం. 6434/2010, తేది. 22-12-2010 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. ఈ క్రింది రెండు భాగాలుగా కలిగి ఉన్నది.

పార్టు-1 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 1283.21 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. **హద్దులు :** తూర్పు : పార్టు-2 ఇక్కడ ఆస్తి & పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి, పడమర : డా॥ మల్లిఖార్జున వీధి, ఉత్తరం : బీసెంట్ రోడ్.

పార్టు-2 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 138.38 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. **హద్దులు :** తూర్పు : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి 52', దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి 23'6", పడమర :పార్టు-1 ఇక్కడ ఆస్తి54', ఉత్తరం : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, 23'6"

అందుబాటులో ఉన్న అసలు విస్తీర్ణం 1391.95 చ॥గ॥లు

ఐటమ్ నెం.23 : విజయవాడ, గాంధీనగర్, ఆంధ్రరత్నరోడ్, ఎన్‌టిఎస్ నెం. 771, మున్సిపల్ వార్డు నెం. 10, రెవెన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం.28, కొత్త అసెస్‌మెంట్ నెం.111169, డోర్ నెం. 26-2-28ఎ, కలిగిన సెల్లార్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కూడిన 1483 చ॥గ॥ల కమర్షియల్ భవనం కాంప్లెక్స్ CD-11 కు చెందినది. రిజిస్టర్డు క్రయదస్తావేజు నెం. 6431/2007, తేది. 16-07-2007 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. హద్దులు : ఉత్తరం : ఆంధ్ర రత్న రోడ్, దక్షిణం : సాంబమూర్తి రోడ్, తూర్పు : టి.రాఘవయ్య ఇతరులకు ఇమ్మిన ఆస్తి, పడమర: రామ్ అవ్యాన్ రీసార్ట్స్ & హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 20 ఫిబ్రవరి, 2023న జారీచేయడమైనది.)

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజా)
రికవరి ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం